# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 385 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.03.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION
HAIR PROBLEMS
BEFORE
AFTER
ARAVINDA
AYURVEDA
HAIR OIL
- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS
REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.
TELANGANA & ANDHRA PRADESH
CONTACT : 8886084055


# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అభివృద్ధి దిశగా అడుగులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2**

తెలంగాణ ప్రజలు ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి పదకొండు ఏళ్లు పూర్తయ్యాయి. ఉద్యమ పార్టీ చేతుల నుంచి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ చేతుల్లోకి అధికారం వచ్చింది. పాలకులు ఎవరు ఉన్నా ఇప్పుడు సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు పంపడమే ప్రధానం అయింది. అయితే బతుకుల్ని బాగు చేసేందుకు, చేసుకునేందుకు అవసరమైన పరిస్థితుల్ని ప్రభుత్వాలు కల్పిస్తేనే కొంత సార్థకత ఉంటుంది. ఆ దిశగా తెలంగాణ ఈ పదకొండేళ్లలో మెరుగైన పురోగతి సాధించిందని అనుకోవచ్చు.

నీళ్లు, నిధులు, నియామకాల్లో సంతృప్త స్థాయి

తెలంగాణ ఉద్యమానికి పునాది నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ విషయంలో తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించామన్న సంతృప్తి కనిపిస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పంటల విస్తీర్ణం అనూహ్యంగా పెరిగింది. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇతర పంటల్లోనూ ముందడుగు వేస్తోంది. ఇప్పుడు నీటి కొరత లేదు. తెలంగాణ ఎగువ రాష్ట్రం కావడంతో పై వాళ్లు దోచుకుంటున్నారన్న బాధ కూడా లేదు. దిగువ రాష్ట్రం ఏపీతో అప్పుడప్పుడూ రాజకీయాల కోసం గొడవలు పడుతున్నా ప్రజలు పట్టించుకోవడంలేదు. ఉద్యోగ నియామకాలు కూడా జోరుగానే సాగుతున్నాయి. కొన్నాళ్ల పాటు ఈ అసంతృప్తి ఉండేది. ఇప్పుడు అది లేదు. నిధుల కొరత లేదు. పంచడానికి ఎన్ని నిధులు వచ్చినా సరిపోవు ఆ కోణంలో పక్కన పెడితే తెలంగాణకు ఆదాయం దండిగా ఉన్నట్లే.

అభివృద్ధి దిశగా ముందడుగు

తెలంగాణ పదకొండేళ్లలో అనూహ్యంగా ముందడుగు వేసిందని చెప్పక తప్పదు. హైదరాబాద్ పూర్తి స్థాయిలో మారిపోయింది. గ్లోబల్ సిటీగా మారుతోంది. శరవేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ కు వంద కిలోమీటర్ల వరకూ ఇప్పుడు హైదరాబాద్ గానే పరిగణిస్తున్నారు. పరిశ్రమలు ఇతర జిల్లాలకు వ్యాపిస్తున్నాయి. తెలంగాణ ఏర్పాటుతో ఇన్‌స్టంట్‌గా ఎవరికీ లాభం రాదు కానీ..అనుకూలతలు ఉపయోగించుకుని ముందడుగు వేస్తే ప్రజల బతుకులు మారుతాయి. ఆ దిశగా తెలంగాణ ముందడుగు వేసింది. తలసరి ఆదాయంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణగా నిలిచింది.

ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాల దిశగా సాగుతున్నట్లే !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో కలసి ఉండటం వల్ల ఇంకా మేలు జరిగి ఉండేదని ఎవరైనా విశ్లేషించవచ్చు కానీ.. జరగాల్సింది జరిగిపోయింది. ప్రత్యేక రాష్ట్రంగా మారిన తర్వాత ఇప్పటికి జార?ండ్, చత్తీస్ ఘడ్ వంటి రాష్ట్రాలు దారిన పడలేదు. ఆయా రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణ మెరుగైన స్థితిలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పక తప్పదు. రాజకీయ పరంగా ఆలోచిస్తే.. ఎవరి గోల వారిది. అప్పట్లోనే బాగుంటుందని కొంత మంది..ఎట్లున్న తెలంగాణ ఎట్లయిపోయిదని కొంత మంది రాజకీయాలు చేస్తూటారు. కానీ.. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అద్భుత ప్రగతిని. సాధిస్తోంది. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం దిశగా వెళ్తోంది.

# జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలి

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు**

**తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర.**

**తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క.**

**ములుగు నివాస్ న్యూస్ జూన్ 2**




ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రం లోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని, సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, ఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రి మండలి వర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నిర్మించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆరు కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరు నాగారం మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు తరలించడానికి చొరవ చూపి కాలేజీ స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు.

రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు

చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోతు రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, డిపిఆర్ఓ రఫీక్ పాల్గొన్నారు.

# ఈనెల 4న కేంద్ర మంత్రివర్గం భేటీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: ఈనెల 4న కేంద్ర మంత్రివర్గం భేటీ కానుంది. ప్రధాని నరేంద్రర్ మోడీ అధ్యక్షతన దేశరాజధాని ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్ వేదికగా మంత్రి వర్గం సమావేశం కానుంది.ఈ భేటీ పలు అంశాలపై మంత్రివర్గం చర్చించనున్నారు. మోడీ 3.0పాలనలో అంతర్గత అంశాలతో పాటు బహిర్గత వ్యవహారాలపై మంత్రి వర్గంతో మోడీ సమలోచనలు చేయనున్నారు. మే7 ఆపరేషన్ సిందూర్ పలు కేంద్ర మంత్రివర్గం భేటీ అయిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలో నెలకొన్న పరిస్థితులపై మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఈ కేబినెట్ మీటింగ్ కే కేంద్ర మంత్రి వర్గం ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# కేసీఆర్ కీలక నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 11వ తేదీన కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ ఈ నెల 5వ తేదీన విచారణకు వెళ్లాల్సి ఉండగా దాన్ని వాయిదా వేసుకున్నారు. ఇదే విషయాన్ని ఆయన కమిషన్కు తెలియజేయగా అంగీకరించింది.


కాకతీయుల పరాక్రమానికి గుర్తు మన శివాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి ఆలయము.

- ★ కాకతీయుల భక్తికి తార్కాణంగా మన స్వయంభులింగ ఆలయం.
- ★ హిందూ ధర్మాన్ని పరిరక్షించిన కాకతీయుల శ్రద్ధకు నిదర్శణం మన చెన్నకేశవ స్వామి ఆలయం.
- ★ శతాబ్దాల చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి త్రిశక్తి పీఠం అమ్మవారి ఆలయం.
- ★ ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో ఇప్పుడు గ్రామస్థుల ఐక్యత, ఆర్థిక సహకారముతో పునర్నిర్మితమైనది.
- ★ కాకతీయుల శిల్పకళా అభిరుచికి ఏ మాత్రం తీసిపోకుండ నిర్మించిన మన శివాంజనేయ, చెన్నకేశవ, వీరభద్ర, సీతారామ స్వామి ఆలయాలు పూర్వ వైభవం ఉండేలా ప్రతిష్ఠాచార్యులు, వేదపండితుల ఆధ్వర్యములో నేడు పునః ప్రతిష్ఠ జరుగనున్నది.

గ్రామస్థులంతా కుటుంబ, బంధుమిత్ర సపరివార సమేతముగా ప్రతిష్ఠా కార్యక్రమములో పాల్గొని శివ, రామాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి అనుగ్రహాన్ని పొందాలని కోరుతున్నాము.

శివరామ క్షేత్రానికి రండి...
వీక్షించండి, తరించండి,
దేవుని కృపకు పాత్రులుకండి.

ఇట్లు
ఆలయ కమిటీ సభ్యులు
సెల్ : 8008200850

ప్రొ॥ కంచ చంద్రమౌళి - 9849497131 కంచ మారుతికుమార్ - 9640482131

మారుతి జ్యూలర్స్
వెండి, బంగారు నగల వ్యాపారం
లక్ష్మీనారాయణ కాంప్లెక్స్, మేయిన్‌రోడ్, వరంగల్.
మావద్ద : వెండి, బంగారు నగల ఆర్డరుపై 91.6 కె.డి.యం.తో గ్యారంటీగా తయారుచేసి ఇవ్వబడును.

Ashwini Printers, Wgl. 9849352428.

శ్రీరస్తు ! శుభమస్తు !! అవిఘ్నమస్తు !!!

శివరామ క్షేత్రం
ఆంజనేయ, భద్రకాళిసమేత వీరభద్రస్వామి, చెన్నకేశవ, గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ దేవాలయం
గ్రా॥ బొడ్డుచింతలపల్లి, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.
శ్లో॥ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే । జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥

ఈశ్వర, సీతారామ, చెన్నకేశవస్వామి, ఆంజనేయ, వీరభద్రస్వామి వారి ఆలయ పున : ప్రతిష్ఠ

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ మాస శు॥ త్రయోదశి
అనగా తేది : 06-06-2025 నుండి 08-06-2025 వరకు
త్రయాహ్నిక దీక్షతో ఆగమశాస్త్ర ప్రకారము శ్రీ పార్వతిసమేత
రామలింగేశ్వరస్వామి, శ్రీసీతసమేత రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి,
గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, భద్రకాళిసమేత శ్రీ వీరభద్రస్వామి,
చెన్నకేశవస్వామి,నవగ్రహాలు, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవములు జరుగును.

కావున యావన్మంది భక్తులు విచ్చేసి పై కార్యక్రమములలో పాల్గొని
శ్రీస్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన.

తేది : 08-06-2025 ఆదివారం ఉ॥ 7-42 ని॥లకు
స్వాతి నక్షత్రయుక్త మిథునలగ్నమందు

ప్రతిష్ఠా మహోత్సవము
అత్యంత వైభవముగా జరుపబడును.

## జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డా మణికంఠ గౌడ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మక్తల్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డా. మణికంఠ గౌడ్ పార్టీ కార్యాలయంలో భరతమాత, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, గాంధీజీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం రాష్ట్ర గీత ఆలాపన చేసి అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులను స్మరిస్తూ 2 నిముషాలు మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డా.మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర. ఈ గొప్ప తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు, కష్టసుఖాల మధ్య నిర్మాణం పొందిందని తెలిపారు.ఆ పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లపుడు ఉంది అని అన్నారు.అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని మణికంఠ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది. అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ విషయంలో మన నేత పవన్ కళ్యాణ్ మార్గనిర్దేశనం మనకు బలాన్ని ఇస్తోంది," అని స్పష్టం చేశారు. మక్తల్ లో జనసేన కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా పార్టీ నిర్మాణం అతి త్వరలో జరుగుతోంది. ప్రతి కార్యకర్తకు గౌరవం ఉండేలా, ప్రజల సమస్యలపై పోరాటం చేసేలా జనసేన తర్వలోనే బలంగా ఎదుగుతుంది దానికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే మొదలైందని " అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు హన్మంత్, గౌడి బాలిరెడ్డి, రామన్ గౌడ్, శ్రీను, కార్యకర్తలు భీమేష్, శివ, శివలింగం, ఉమేష్, పర్శరాములు, నర్సిములు, కృష్ణ, తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరిపారు.

## అనంపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ఆనంపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి అనంతరం నూతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే నేడు ఆనంపల్లి గ్రామంలో వికలాంగుడైన, ఒక నిరుపేదైన శివప్పకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయడం జరిగిందన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పెండింగ్లో పెడుతున్న ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్

State Bank of India SBI

Old New

**నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..**

నారాయణఖేడ్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు గత మూడు నెలల నుండి 165 చెక్కులను ఎస్బిఐ, బ్యాంక్ మేనేజర్, నారాయణఖేడ్ గారు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులను గత మూడు నెలల నుండి పెండింగ్లో పెడుతూ, తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్న ఎస్బిఐ బ్యాంక్ నారాయణఖేడ్ మేనేజర్, పేద ప్రజలైన ఆడపిల్లలకు పెళ్లిళ్లకు చేదోడు వాదోడుగా ఉండి సాయం చేస్తున్న ప్రభుత్వం నుండి వచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులు బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేస్తూ పేద ప్రజలైన వారితో చెలగాటమాడుతున్నారు. పెళ్లిలకు అప్పు సప్పుచేసి పెళ్లిళ్లు చేసి కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు వస్తే ఆడపిల్ల పెళ్లికి చేసిన అపోసొప్పు కట్టుకుందామంటే తెచ్చిన డబ్బులకు వడ్డీకి సరిపోకుండా బ్యాంక్ అధికారి నిర్లక్ష్యం చేస్తున్నందుకు వడ్డీకి డబ్బులు కడుతున్నామని, మా గోడు వినిపించుకోవాలని, బాధితులు కోరుతున్నారు.

## కెసిఆర్ పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగము కానీవద్దు

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ఎందరో బలిదానాలు కేసీఆర్ పోరాటం ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగంకానీవద్దని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ చౌరస్తా మరియు యాదవ్ నగర్ చౌరస్తాలో జాతీయ జెండా మరియు పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్లు కేసీఆర్ పాలనలో దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అని ఆయన తెలిపారు అనివర్గాల ప్రజల సంక్షేమం కోసం పదేండ్లు కేసీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం కొచ్చి ఏడాదినరలో అనివర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం జరిగిందన్నారు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టకుండా కలయాపన చేయడం జరుగుతుందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ వాదులు అందరూ ఏకమై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు అమరవీరుల ఆశయాలను ఒక బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నెరవేరుస్తుందని ఈ విషయాన్ని మనం ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తకు ఉందని అందుకు అనుగుణంగానే ప్రతి కార్యకర్త ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్ కె రాజేష్ గౌడ్ పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న అనుమంతు మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ జగ్గాలి రాములు మొగిలప్ప బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆసిరెడ్డి గుడిగండ్ల నర్సిరెడ్డి జి నరసింహారెడ్డి జుట్ల శంకరు మామిళ్ళ అమ్రేష్ శివారెడ్డి ఉప్పరి రఘు సురేషు వన్నెకారి రాజు బండారి ఆనందు ఎలిగండ్ల బాలప్ప మారుతి గౌడ్ పూజారి కురుమయ్య తిరుపతయ్య సాదిక్ సత్యనారాయణ గౌడ్ శ్రీధర్ కురువ నరసింహులు అశోక్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శ్రావణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహ యాదవ్ సత్య రెడ్డి జయరాం రెడ్డి ల మనన్ మమిల్ల అమ్రేష్ ఎన్ బి నాయుడు కర్యం అంజనేయులు కృష్ణ యాదవ్ వెంకటేష్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాగనూర్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవా వేడుకలు.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున జండా ఆవిష్కరించిన మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మరియు ఇట్టి కార్యక్రమాల్లో మాగనూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, వాకిటి శ్రీనివాస్, ఎం లక్ష్మన్న, యూ కృష్ణయ్య,మాజీ సర్పంచ్ రాజు, గోవర్ధన్ గౌడ్, బాల్ దాస్ వేణు, వాబయ్య, బాలప్ప, ప్రతాప్ రెడ్డి, వెంకటయ్య, మారెప్ప, శేఖర్, మహాదేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, గడ్డం నరేష్ , టీ రమేష్, పి.రవి, సురేష్, సంజీవరెడ్డి ,కృష్ణారెడ్డి, డి వంశీ,కే రాము, దత్తు, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా ప్రదర్శన



**ములుగు నివాస్ న్యూస్ జూన్ 2**

సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్ల మంజూరు పథకం లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణం లో ప్రదర్శన నమూన ఇందిరమ్మ ఇల్లు ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పి డి హౌసింగ్ సూర్య నారాయణ, ఎంపి డి ఓ రామక్రిష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్యుపంచర్ వైద్య విధానంలో అరుదైన సేవలు అందిస్తున్న డాక్టర్ పి సి వి స్వామి





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

డాక్టర్:పి.సి.వి. స్వామి ప్రకృతి, ఆక్యుపంచర్ వైద్యులు / నాడీ థెరిఫిస్ట్ ప్రతి, శుక్రవారం ,శనివారం, ఆదివారం ఖమ్మం లోని రిహబ్ బుద్ధ హాస్పిటల్ సోమవారం, మంగళవారం,లలో వత్సవాయి (NTR జిల్లా) బుధవారం, గురువారం లలో హైద్రాబాద్ లో అనారోగులలకు, ఆరోగ్యశ్రీయభిలాషులకు, అందుబాటులో ఉంటాను షుగర్, థైరాయిడ్, క్యాన్సర్, అల్సర్, గ్యాస్, యురిక్ యాసిడ్, మూత్రాశయ, ఊపిరితిత్తుల, కిడ్నీ, సెక్స్, గర్భాశయ, స్త్రీ సమస్యలకు సంబంధించిన ఆరోగ్య సమస్య పరిష్కారం కోసం ప్రకృతి వైద్యం, ఆయుర్వేదిక్, ఆక్యుపంచర్, తదితర అంశాలపై రోగులకు నివారణ, చికిత్స సంబంధించిన సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

మరియు నాడీ తెరిఫ్ ద్వారా మీకు ప్రస్తుతం ఎలాంటి అనారోగ్యం సమస్యలు ఉన్నవి, ఎలాంటి అనారోగ్యం సమస్యలు రావడానికి అవకాశాలు ఉన్నాయని చెప్పడం మా ప్రత్యేకత. మరిన్ని సమాచారాలు కోసం సంప్రదించండి.ఫోన్ 9494446262

## డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అమరుల త్యాగాలను స్మరించుకుందాం**
**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్**
**ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం**







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు.అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ




రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్త వివాహేతర సంబంధమే కారణమని అనుమానం

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ జూన్ 2**

కొండపాక ఓ వ్యక్తి పారతో భార్య తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ ఆమె ట్రీట్‌మెంట్ తీసుకుంటూ చనిపోయింది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొండపాకలో ఆదివారం వెలుగుచూసింది. కుక్కునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొండపాక గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం, యశోద (45) భార్యాభర్తలు. యశోదకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్టు అనుమానించిన మల్లేశం తరచూ గొడవపడేవాడు. మల్లేశం అప్పుడప్పుడు ఇల్లు వదిలి బయటకు వెళ్లిపోతుండడంతో మిస్సింగ్ కేసు సైతం నమోదు అయింది. ఇటీవల తిరిగి రావడంతో కేసును ఉపసంహరించుకున్నారు. ఈ క్రమంలోనే మల్లేశం శనివారం రాత్రి హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పాడు. బయటకు ఎందుకు వెళ్తున్నావని భార్యతో పాటు కూతుళ్లు ప్రశ్నించారు.




దీంతో ఆగ్రహానికి గురైన మల్లేశంతో పారతో భార్యపై దాడి చేయడంతో ఆమె అపస్మారకస్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు 108లో సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించగా అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటూ ఆదివారం చనిపోయింది. మృతురాలి సోదరి ఫిర్యాదుతో మల్లేశంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# రూ.2000 నోట్లపై RBI కీలక ప్రకటన




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2

రూ.2 వేల నోట్లు ఇంకా పూర్తిస్థాయిలో తమ వద్దకు చేరలేదని పేర్కొన్న RBI ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ఉన్నాయని ప్రజల వద్దే ఉండిపోయాయని వెల్లడి నిర్దేశించిన పోస్టాఫీసుల్లో వాటిని మార్చుకోవచ్చని తెలిపిన RBI.

# బొడ్రాయి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి హాజరైన యువనేత కుంజా సూర్య

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 2 సోమవారం రోజు మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నరేంద్రరావుపేట గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై గ్రామ ప్రజలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య అదే విధంగా శనగకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు సుధాకర్ నాన్న గారు చిన్న నర్సయ్య గారు గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దశదిన కర్మలకు గాని 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అన్ని విధాలా వారి కుటుంభానికి కాంగ్రెస్ పార్టీ అండగా వింటూ వారిని ఆదుకుంటుంది అని భరోసానిచ్చారు.. ఈ కార్యక్రమం లో... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల



జయరామ్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మరియు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు...

# నేను మాట్లాడింది తప్పుగా అర్థం చేసుకుంటే.. అది మీ ఖర్మ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2

అది మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది.. నేను ఏం చేయలేను – నటుడు రాజేంద్ర ప్రసాద్

# జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో పాఠ్యపుస్తకాల పంపిణీ వేగవంతం





నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు,రాబోయే 2025–26 విద్యా సంవత్సరం బడులు తెరిచే నాటికి విద్యార్థుల చేతుల్లో పాఠ్యపుస్తకాలుఉండాలనే సంకల్పముతో, జూన్ 3 వ తారీకు వరకు పాఠశాలలకు పుస్తకాలు సరఫరా చేయుటకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ చర్యలు ముమ్మరం చేసింది. డీఈఓ వెంకటేశ్వర చారి స్వీయనేతృత్వంలో పాఠశాలలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు.పాత కొత్తగూడెంలోని పుస్తక నిల్వ గోదాం నుండి రెసిడెన్షియల్ పాఠశాలలకు, గురుకుల పాఠశాలలకు, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు ఇప్పటికే పుస్తకాలు చేరవేశారు. వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు మరియు మండల విద్యా వనరుల కేంద్రాలకు అక్కడనుండి పాఠశాలలకు పుస్తకాలను చేరవేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాకు 5,08,400 పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా, ఇప్పటివరకు 4,54,925 (89.4%) శాతం పుస్తకాలు జిల్లాకు చేరినట్లు వివరించారు. వచ్చిన మొత్తం పుస్తకాలలో, యిప్పటి వరకు 59 శాతం పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. 23 మండలాలలో 12 మండలాలకు పుస్తకాలను సరఫరా చేయడం జరిగిందని, మిగతా మండలాలకు రెండు రోజులలో పుస్తకాలన్నింటినీ చేరవేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం మండల విద్యాశాఖాదికారి ప్రభుదయాల్, పుస్తకాల గోదాం ఇంచార్జీ రవి ప్రతాప్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# బిఎండబ్ల్యూ కారు కొనివ్వ లేదని యువకుడి ఆత్మహత్య



సిద్దిపేట, నివాస్ న్యూస్ జూన్ 1

వ్యవసాయ కూలీ పనులు చేసుకొని బ్రతికే తమకు అంత స్థోమత లేదని తల్లిదండ్రులు చెప్పినా వినకుండా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువకుడు సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో పదవ తరగతి వరకు చదివి, తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న బొమ్మ కనకయ్య, కనకమ్మ దంపతుల కుమారుడు జానీ (21) గత కొంత కాలంగా తనకు బి ఎం డబ్ల్యు కారు కొనివ్వాలని తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న జానీ తమకు అంత స్థోమత లేదని స్విఫ్ట్ డిజైర్ కారు కొనిస్తామని చెప్పిన తల్లిదండ్రులు దీంతో తీవ్ర మనస్తాపానికి గురై పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న జానీ

# కోహ్లి పబ్ పై కేసు నమోదు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2

బెంగళూరులో కోహ్లి యజమానిగా ఉన్న వన్ 8 కమ్యూన్ పబ్ పై సుయోమోటోగా కేసు నమోదు చేసిన కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టరంట్లో స్మోకింగ్ ఏరియా లేదని 'కోట్పా' చట్టం కింద కేసు నమోదు.

# వనమా రాఘవ - కొట్టి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





నివాస్ న్యూస్ లక్ష్మీ దేవి పల్లి

కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లందు క్రాస్ రోడ్ లో జాతీయజెండా మరియు బి.ఆర్.ఎస్ జెండాలను ఆవిష్కరించిన వనమా రాఘవ.ఈ కార్యక్రమంలో కొట్టి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ భుక్య సోనా,శేషాద్రి వినోద్,ఇక్బాల్ పాషా,మాజీ సర్పంచ్ తాడూరు రజాక్, కోరం చంద్రశేఖర్,నక్క మధు, తుంపిరి ప్రసాద్, వార్డు నెంబర్ పొదిలి వెంకటాచలం, శ్రీకాంత్ నాయక్,చిర్రా వెంకన్న,పార్టీ నాయకులు మెరుపు రమేష్, రాజావరపు మురళి,పూర్ణ, సురేష్,తంబళ్ల శీను,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేప రాష్ట్ర కమిటీ సభ్యులుగా భూక్య శ్రావణ్ కుమార్

హనుమకొండ జిల్లా జూన్, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ లో ఇటీవల జరిగిన ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ రాష్ట్ర మహాసభ లో భూక్య శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్, రాష్ట్ర కమిటీ లో తీసుకున్నారు. జర్నలిస్టు పక్షాన చురుకుగా పాల్గొంటున్న శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర కమిటీలు తీసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాకు ఈ బాధ్యతలు రాష్ట్ర కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులకు కార్యదర్శిలకు జిల్లా నాయకులకు మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయక్ రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ భగవాన్ నాయక్ రవి నాయక్ భీముడు రాము కళ్యాణి భాస్కర్ జిల్లా నుండి హుస్సేన్ నాయక్ లావుడియా రాజు నాయక్ సిద్దు నాయక్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి



సింగ్ మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి బిల్డర్ రవీందర్ నాయక్ సాంబయ్య నాయక్ భూక్య కిరణ్ రామ్ కుమార్ భూక్య మోహన్ నాయక్ భూక్య రాజు నాయక్ బిల్డర్ లకావత్ సుమన్ నాయక్ కరంతోట్ తిరుపతి రాజేష్ వెంకన్న రామన్న అజ్మీర వెంకట్ సునీల్ మురళి నాయక్ అజ్మీర వెంకటేష్ నాకు సహకరించిన రాష్ట్ర జర్నలిస్టు బృందానికి మరియు ప్రతి జర్నలిస్టుల బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న రాష్ట్ర ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ సభ్యులు భూక్య శ్రావణ్ కుమార్ అందరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ మొదటి అంతస్తు భవనం ను, కాపౌండ్ వాలును ప్రారంభించిన తెలంగాణ రాష్ట్రమంత్రి ధనసరి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ జూన్ 2

సోమవారం వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 25 లక్షల నిధులతో కార్యాలయ మొదటి అంతస్తు భవనం ను , 10 లక్షల నిధులతో నిర్మించిన కాపౌండ్ వాల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,పి ఎ సి ఎస్ చైర్మెన్ రమేష్, డి సి ఓ సర్దార్ సింగ్, తహసిల్దార్ గిరి బాబు, ఎం పి డి ఓ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ ఇంటికి జగన్ వెళుతున్నారు అనిత

## తెనాలి ఘటనకు రాజకీయ రంగు పులుముతున్నారన్న అనిత రాజకీయ లబ్ధి కోసం జగన్ యత్నిస్తున్నారని మండిపాటు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 2

పోలీసుల విధులకు ఆటంకాలు కలిగించవద్దని సూచన రాజకీయ ప్రయోజనాల కోసం తెనాలి ఘటనకు కులం, మతం రంగు పులుముతున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. విజయవాడ సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్‌ను డీజీపీతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు తెనాలి ఘటనకు సంబంధించిన యువకులపై పలు కేసులు ఉన్నాయని, పోలీసులపైనే వారు చేయి చేసుకున్నారని డీజీపీ వెల్లడించారని అనిత గుర్తుచేశారు. అలాంటి గంజాయి బ్యాచ్ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళుతున్నారని... ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి, కులమతాలను రెచ్చగొట్టడానికేనని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి జరిగితే, తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ సమర్థించుకున్నారని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై కొట్టినా, రాజమండ్రిలో ఇసుక మాఫియాపై మాట్లాడిన వరప్రసాద్‌కు పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం




చేసినా ఆనాడు జగన్ ఎందుకు స్పందించలేదని, వారి ఇళ్లకు వెళ్లి ఎందుకు పరామర్శించలేదని అనిత నిలదీశారు. పులివెందులలో మహిళ హత్యకు గురైనప్పుడు తాము వెళితే కేసు పెట్టారని అన్నారు. తమ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవని, పోలీసులను స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలని ఆమె స్పష్టం చేశారు. పోలీసుల విధులకు ఆటంకాలు కలిగించవద్దని సూచించారు.

# కేసీఆర్‌కు అచ్చిరాని 'బీ'-ఆర్ఎస్?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సెంటిమెంటు చాలా ఎక్కువ. ఆయన హేతువాది అని ఎక్కడా చెప్పుకోలేదు. అయితే.. గియితే.. కమ్యూనిస్టు భావజాలం కొంత మేరకు ఉన్నా.. అవి ఆయన సెంటిమెంటుకు అడ్డం కూడా కాలేదు. నుదిటిన బొట్టు పెట్టినా.. ఎన్నికల సమయంలో యాగాలు చేసినా.. ఆయన సెంటిమెంటు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక్క ఎన్నికల సమయం అనేకాదు.. అసలు ఆది నుంచి కూడా సెంటిమెంటుకు పెద్ద పీట వేశారు.ఏ కార్యక్రమం ప్రారంభించాలన్నా. ఒకటికి రెండు సార్లు పండితులను మార్చి మార్చి ముహూర్తాలు ఫిక్స్ చేయించారన్న చర్చ కూడా గతంలో ఉంది. కాళేశ్వరం భూమి పూజకు కాకినాడ పండితులతోనే కాకుండా .. ఇతర రాష్ట్రాలకు చెందిన పండితులతోనూ ముహూర్తం పెట్టించారు. ఇక, ఏదైనా పథకం ప్రారంభించాలన్నా.. ఆయన ముహూర్త బలానికి పెద్దపీట వేస్తారు. ఇలా.. సెంటిమెంటుకు ప్రాధాన్యం ఇచ్చే కేసీఆర్ కు.. "బీ" అనే పదం కలిసి రావడం లేదా? అనే చర్చ సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్రసమితిగా మార్చిన దరిమిలా.. టీఆర్ఎస్ కాస్తా.. బీఆర్ఎస్ అయింది. మరక మంచిదే అన్న యాడ్ ప్రకారం.. మార్పు మంచిదే అనుకుందాం. కానీ.. ఆ తర్వాత.. రాజకీయంగా జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. టీ కాస్తా "బీ"గా మారిన తర్వాత.. కేసీఆర్ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ఇది వాస్తవం. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు చేశాక.. కేసీఆర్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. ఆయనను అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యేలా చేసింది.ఇక, 2022, అక్టోబరులో(రెండోసారి అధికారంలోకి వచ్చాక) టీఆర్ఎస్‌ను కాస్తా బీఆర్ఎస్ చేశాక.. అనతి కాలంలో జారు బండపై కుస్తీలు పట్టే పరిస్తితి ఏర్పడింది. మొత్తం వివరణ కన్నా.. కొన్ని కీలక పాయింట్లు చూస్తే.. కేసీఆర్ ఎంత వేగంగా గ్రాఫ్‌ను పోగొట్టుకున్నారో.. తెలుస్తుంది. అయితే.. ఇది బీఆర్ఎస్‌గా మార్పు జరిగిన తర్వాతే జరిగిన పరిణామం కాబట్టి.. కేసీఆర్‌కు 'బీ' అక్షరం కలిసి రాలేదన్న వాదన ఆయన వర్గంలో వినిపిస్తోంది.



బీఆర్ఎస్‌గా మారాక.. ఇలా.. ధమాల్!

1) బీఆర్ఎస్ ఏర్పడిన ఏడాది కాలంలోనే అధికారం కోల్పోయారు.

2) బీఆర్ఎస్‌తో జాతీయ రాజకీయాలు చేయాలని అనుకుని.. ప్రాంతీయ స్థాయికి పరిమితం అయ్యారు.

3) బీఆర్ఎస్ ఏర్పడ్డాకే.. రాజకీయ చిక్కులు మరిన్ని ఎక్కువై.. కుమార్తె కేసులో చిక్కుకుని.. జైలు బాటపట్టారు.

4) బీఆర్ఎస్ గా మార్పు చేశాక.. ఎన్నికలకు ముందు ఫోన్ ట్యాపింగ్ కేసు ఉచ్చులా మారింది.

5) బీఆర్ఎస్‌గా ఏర్పాటు చేసుకున్నాక.. తెలంగాణ సమాజంలో కేసీఆర్ 'దిగ్గజం' అనే టాక్ తగ్గుముఖం పట్టింది.

6) సొంత ఇంట్లోనే రాజకీయ కుంపటి ప్రారంభమైంది.

7) చిత్రం ఏంటంటే.. ఏడాది తిరిగే సరికి.. కేసీఆర్ కు ఆపరేషన్ చేయించాల్సి వచ్చింది.

8) పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను ప్రజలు స్వాగతించలేక పోయారు.

9) కన్న కూతురే కంట్లో నలుసుగా మారారు.

కొసమెరుపు ఇవన్నీ యాదృచ్ఛికాలో.. లేక కోరి చేసుకున్నవో.. ఏదైనా కూడా.. బీఆర్ఎస్ అనే పేరు మార్పు తర్వాత జరిగిన పరిణామాలు కావడంతో కేసీఆర్ అనుచరులు.. సెంటిమెంటుకు ముడిపెడుతున్నారు.

# లంబాడ లైవ్ ఐక్యవేదిక ఇంచార్జ్ భూక్య సునీత మోహన్ నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్...

హనుమకొండ జిల్లా జూన్, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న భూక్య సునీత మోహన్ నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు మరియు రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ సీనియర్ జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీయన్ నాయక్ జాటోత్ కిషన్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయక్ భూక్య రాధా రాజు నాయక్ బిల్డర్ మరియు జర్నలిస్ట్ బోడ బాలమణి రాజేందర్ జీవన్ నాయక్ లకావత్ సుమన్ నాయక్ జర్నలిస్ట్ కరంతోట్ తిరుపతి నాయక్ జర్నలిస్ట్ బిక్షపతి స్వర్ణ వినోద్ నాయక్ మరియు బంజారా నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు పిల్లలు స్వాతిక సాయి చరణ్ జానకి తిరుపతి లక్ష్మీ సరోజన రాజు నాయక్ వీరమ్మ మని సంధ్య సందీప్



ఝాన్సీ యాకూబ్ రజిత కిరణ్ భవాని కిషోర్ రజిత రవీందర్ భూక్య మౌనిక మురళి వనిత రవినాథ్ మానస రవి హనుమంతు శ్రీనివాస్ లక్ష్మణ్ రమేష్ రాజేశ్వరి విజయ్ గీత కిరణ్ అరుణ రవీందర్ సుజాత రామ్ శంకర్ అనూష పాప రాజేశ్వరి గుగులోతు తిరుపతి భూక్య శ్రవణ్ కుమార్ అజ్మీర వెంకటేష్ అజ్మీర వెంకట్, బానోతు భాస్కర్ మురళి నాయక్ సునీల్ నాయక్ మొదలైన వారు సునీత మోహన్ నాయక్ దంపతులను పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి నిండి నూరేళ్లు చల్లగా ఉండాలని దీవిస్తూ ఆశీర్వదించడం జరిగింది....

## హనుమకొండ జులైవాడ పీఎంహెచ్ (పీఎంహెచ్) గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జ్యోతి మేడం ను సస్పెండ్ చేయాలి.....



హనుమకొండ జిల్లా జూన్ 2 నివాస్ న్యూస్ ప్రతినిధి:- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు మెనూ ప్రకారం భోజనం అందించకుండా తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న పీఎంహెచ్ హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని హనుమకొండ డిటిడిఓ ప్రేమకల రెడ్డికి వినతి పత్రం అందించిన గిరిజన ప్రజా సంఘాల నాయకులు ఈ సందర్భంగా కునుసోతు మురళి నాయక్ మరియు అజ్మీరా వెంకట్ నాయక్ బానోతు భాస్కర్ నాయక్ లావుడియా రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల బాగోగులు చూసుకునే హాస్టల్ వార్డెన్ తన నిర్లక్ష్యం వల్ల అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయింది అందులో భాగంగా గత నాలుగు రోజుల క్రితం హాస్టల్లో జరిగిన సంఘటన దృష్ట్యా ఓ హాస్టల్ అమ్మాయి యొక్క తల్లిదండ్రులు సుబేదారి పిఎస్ లో మిస్సింగ్ కేసు పెట్టడం జరిగింది అమ్మాయి యొక్క తల్లిదండ్రులు తమ కూతురు కోసం హాస్టల్ కు వెళ్లగా మా అమ్మాయిని పిలవండి అనే వివరణ కోరగా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తూ అమ్మాయి యొక్క తల్లిదండ్రులతో మాట్లాడకుండా మీ అమ్మాయి ఎక్కడుందో నాకు తెలియదు నాకు సంబంధం లేదు అంటూ వెటకారంగా మాట్లాడుతూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని అమ్మాయి యొక్క తల్లిదండ్రులు సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది తరువాత సుబేదారి పోలీసులు అమ్మాయి ఆచూకీ తెలుసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకోవచ్చి అమ్మాయి యొక్క తల్లిదండ్రులను అప్పజెప్పడం జరిగింది ఈ విషయంపై గిరిజన ప్రజాసంఘాల నాయకులు హాస్టల్ వార్డెన్ జ్యోతి మేడం ను వివరణ కోరగా తప్పుడు సమాచారం ఇచ్చి కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు హాస్టల్లో చదువుకునే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు క్రమశిక్షణ రహితంగా వ్యవహరిస్తున్న వార్డెన్ జ్యోతి మేడం ను తక్షణమే సస్పెండ్ చేయాలని హన్మకొండ డిటిడిఓకి కోరడం జరిగింది వార్డెన్ జ్యోతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సస్పెండ్ చేయని యెడల గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిక జారీ చేశారు.....

## ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ బునియది శిక్షణలో సర్టిఫికెట్ అందుకున్న జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు ప్రియాంక గుగులోత్




**నివాస్ న్యూస్ జూలూరుపాడు**

కిన్నెరసానిలో జాతీయ ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ డాక్టర్ విక్రాంత్ బురియా పర్యవేక్షణలో అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ ప్రాథమిక కార్యకర్తల సమావేశం జరిగింది.తెలంగాణ ఆదివాసీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎ ఐ సి సి సభ్యుడు రాహుల్ బల్గర్. ఈ సందర్భంగా కిన్నెరసానిలో కాంగ్రెస్ నాయకులు జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు ప్రియాంక గుగులోత్ 3రోజుల శిక్షణా శిబిరంలో పాల్గొని సర్టిఫికేట్ అందుకున్నారు.

## తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం అసువులు బాసిన అమరవీరులను ఘన నివాళులు: భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు.జయరామ్



**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మూడు జయరామ్ నాయక్. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ ఏర్పాటు వాదం జరిగింది.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతోమంది ఉద్యమకారులు ప్రాణ త్యాగం చేసారు.వారికి నివాళులు అర్పిస్తూ గుర్తుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ రెండవ తేదీన ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రమంతా నిర్వహించడం గర్వకారణం.

## జూన్ 2 నుంచి జూనియర్ కాలేజీలు రీ ఓపెన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 2**

హైదరాబాద్, రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు సమ్మర్ హాలిడేస్ ముగిశాయి. దీంతో సోమవారం నుంచి కళాశాలలు రీఓపెన్ కానున్నాయి. మార్చి 31 నుంచి మే 31 వరకు అన్ని కాలేజీలకు ఇంటర్ బోర్డు వేసవి సెలవులు ప్రకటించింది. జూన్ 1న ఆదివారం కావడంతో.. జూన్ 2 నుంచి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నది ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలతోపాటు గురు కులాల్లోనూ ఫస్టియర్, సెకండియర్ క్లాసులు మొదలుకానున్నాయి. కాగా, ఇప్పటివరకు మొత్తం 1,126 కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపు ఇచ్చింది. దీంట్లో ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు 225 మాత్రమే ఉండటం గమనార్హం. అయితే, ప్రస్తుతమున్న కాలేజీల్లో ఏ కాలేజీకి గుర్తింపు ఉంది? దేనికి లేదు? అనేది ఇంటర్ బోర్డు అధికారికంగా వెల్లడించాలని పేరెంట్స్ కోరుతున్నారు. ఇటీవలే ఇంటర్ బోర్డు 2025-26 అకాడమిక్ క్యాలెండర్ ను రిలీజ్ చేసింది. దీని ప్రకారం 226 వర్కింగ్ డేస్ ఉంటాయని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి ఫస్ట్ వీక్ లో పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలిపారు.

# చట్టమే ఆయుధం..!

## కల్తీ విత్తనాలపై రైతుల పోరాటానికి న్యాయస్థానాల పూర్తి మద్దతు..!

**హైదరాబాద్, జూన్ 2 నివాస్ న్యూస్**



తెలంగాణ రైతన్నల ఆశలు కల్తీ విత్తనాల తాకిడితో భస్మమవుతున్న తరుణంలో, న్యాయస్థానాల తీర్పులు ధైర్యాన్ని, ఆశను నింపుతున్నాయి. రైతుల న్యాయ పోరాటం ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెట్టింది. ఈ విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించడమే కాకుండా, చట్టపరంగా విజయం సాధించేందుకు రైతులు చేసే అలుపెరుగని ప్రయత్నం ఫలితాల దిశగా దూసుకుపోతుంది.

"పోరాటమే గెలుపుకు నాంది..!
న్యాయమే ఆశ్రయం, చట్టమే ఆయుధం..!"

అని న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి ఘనంగా స్పష్టం చేశారు.

వారు చెప్పారు – కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని కోర్టులు ఇప్పటికే సూచించాయని, ఇది రైతుల న్యాయ గెలుపుకు బలమైన మద్దతుగా నిలుస్తుందని.

రైతుల పక్షాన రాష్ట్రం నిలవాలి: బట్టి విక్రమార్క

తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ – కల్తీ విత్తనాల రహదారిని మూసివేయాలంటే, అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం తీసుకోవడంలో వెనకడుగు వేయకూడదని తెలిపారు.

కల్తీ వ్యాపారులపై పిడి యాక్ట్ (P.D. Act) కింద కేసులు నమోదు చేసి, వారిని శిక్షల బండిపైన పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వ్యవహారాన్ని అత్యంత గంభీరంగా తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాపక్ష నాయకుల డిమాండ్.

కేంద్రానికి ధన్యవాదాలు – చర్యల శ్రేణి ప్రారంభం

కేంద్ర ప్రభుత్వం జోక్యం వల్లనే ఈ వ్యవహారంపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు కావడం, నకిలీ విత్తనాల వ్యాపారులు జైలుకు తరలించబడటం, వ్యవస్థపై రైతుల నమ్మకాన్ని మరింత బలపరిచింది. ఈ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు పిట్టా శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల ఐక్యతే మార్గదర్శి..!

ఈ సంఘటన రైతులకు చక్కటి సందేశాన్ని అందిస్తోంది
"ఐక్యంగా నిలబడితే ఆకాశమూ దిగొస్తుంది..!
చట్టం మన చేతిలో ఆయుధమైతే – న్యాయం మనదే అవుతుంది.."

పల్లెల్లోంచి లేచిన నినాదాలు ఇప్పుడు న్యాయస్థానాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

కేవలం టీవీ చర్చలకు పరిమితమవ్వకుండా, రైతులు చట్టపరంగా తలెత్తి నిలిచిన ప్రతీ అడుగు నూతన న్యాయ ప్రస్థానం అవుతోంది.

చట్టం చేతిలోకి తీసుకోవాలన్నది కాదు,
చట్టాన్ని చేతికి తీసుకోవడమే రైతన్నకు గెలుపు మార్గం.
ఈ పోరాటం నాటి నుంచి నేటి వరకు !
రైతుల దీక్ష, ధైర్యం, ధృఢ సంకల్పమే...!
కల్తీ విత్తనాలపై విజయం సాధించిన అసలైన మూలధనం.
ఇది ఓ ముగింపు కాదు – ఇది ప్రారంభం !
న్యాయం కోసం సాగే కొత్త యాత్రకు..!
రైతుల ఐక్యతే చరిత్రను తిరగరాయబోయే కలం!

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ జూన్ 2**

నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బి ఆర్ ఎస్. పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ జాతీయ జెండాను మండల అధ్యక్షులు గంప రాంబాబు. చేతుల మీదుగా ఎగరవేశారు మరియు బి ఆర్ ఎస్ పార్టీ జెండాను జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ,చేతుల మీదుగా ఎగరవేశారు ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తూ పదేళ్ల బి ఆర్ ఎస్ పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని,తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా గులాబీ జెండా మాత్రమే శ్రీరామరక్షని. 3సం.లో తిరిగి మళ్ళీ బి ఆర్ ఎస్. అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు సిడేం రవికుమార్, వేల్పురి లక్ష్మీనారాయణ, ముదుంబ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, గొర్ల శ్రీను, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి, సూరిబాబు, నారాయణమ్మ, గడ్డం వివేక్, కొప్పుల మల్లయ్య, జక్కుల సమయ, మల్లేష్, కన్నా రెడ్డి, చిట్టిబాబు, వినోద్, శ్రీనివాస్, కిట్టు, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో....! ప్రకృతిని కబళిస్తున్న నకిలీ ఇసుక మాఫియా....!

### రైతుల భవిష్యత్తు అయోమయం..! ఇసుక దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..! న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి



**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 2**

ములుగు జిల్లా వాజేడు, నూగూరు వెంకటాపురం, మంగపేట మండలాల్లో గోదావరి పరివాహక నది ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు స్థానిక రైతుల భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం అవుతున్నాయి. ప్రకృతి వనరులను దోచుకుంటూ, రైతులకు ఆధారమైన బోర్లు ఎండిపోయేలా చేసి, తాగునీటి సమస్యను పెంచుతున్న నకిలీ ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం ఇసుక తవ్వకాలు మానవశక్తితో జరగాలని, తద్వారా శ్రామికులకు ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన గుర్తు చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల ప్రకారం మిషనరీల వాడకం నిషిద్ధమని, అయినా ఇసుక మాఫియా భారీ JCBలతో తవ్వకాలు జరిపి, పేదలకు లభించే ఉపాధిని దోచుకుంటూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పగలు మాత్రమే తవ్వకాలు జరిపి శ్రామికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే, రాత్రివేళ జరిపే తవ్వకాలు వల్ల పేదల పూట భోజనం కోల్పోవడమే కాక, రైతుల పొలాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. ఇసుక లారీలను ఓవర్లోడ్ చేసి అధిక వేగంతో నడిపించడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అమాయక పౌరులు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోతున్న దుస్థితిని వివరించారు. ఇసుకను అక్రమంగా హైదరాబాదుకు రవాణా చేసి అధిక ధరలకు అమ్మి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న అంశంపై ఇన్కమ్ టాక్స్ అధికారులు కూడా జోక్యం చేసుకోవాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు రాష్ట్ర మంత్రులకు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు పంపినట్టు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## అన్నదాత విద్యాదాత పెద్దాయన మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య వారసుడు పసుపులేటి పవన్ కుమార్







**కడప జిల్లా జూన్, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

అన్నదాత విద్యాదాత పెద్దాయన మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్యలి వారసుడు పసుపులేటి పవన్లి కుమార్ లెగసి సరి కొత్తగా మునుపటిలి లికంటే బలంగా రాజకీయాలను పూర్తిగా సమర్థించలేం కాని దాన్నో చాలెంజ్ కు తీసుకున్నోళ్లకు ఒకరోజు కచ్చితంగా రాజకీయం దానంతట అదే ఎదురెల్లి ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతుంది రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకుడులి రాజంపేట ప్రజానాయకుడు పసుపులేటి పవన్ కుమార్కీ సారాధ్యంలో రాజంపేట నియోజకవర్గంతెలుగుదేశం పార్టీకి మునుపటిలివైభవం తీసుకు వస్తారని కోరుకుంటూ రాజంపేట నియోజకవర్గం ప్రజానీకం

## వర్షాల కారణంగా కర్ణాటకలో 71 మంది మృతి

కర్ణాటక :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రిల్ 2 నుండి ఇప్పటివరకు కర్ణాటకలో వర్షాల కారణంగా మొత్తం 71 మంది మరణించారు. ఈ కాలంలో 48 పిడుగులు, తొమ్మిది చెట్లు కూలిపోయిన సంఘటనలు, ఐదు ఇళ్ళు కూలిపోయిన కేసులు, నాలుగు నీట మునిగిన సంఘటనలు, కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఒక విద్యుత్ షాక్ కేసు కూడా నమోదు అయింది. అంతేకాకుండా, 702 జంతువులు నష్టపోయాయి. 2,068 ఇళ్ళు దెబ్బతిన్నాయి. వీరిలో కొంతమంది ఇళ్ల యజమానులకు పరిహారం ఇప్పటికే పంపిణీ చేయబడింది. వర్షాకాలం రాకముందే కురిసిన అధిక వర్షాల కారణంగా దాదాపు 75 ఇళ్ళు పూర్తిగా దెబ్బతినగా, 1,993 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి. "మొత్తం 15,378.32 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 11,915.66 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 3,462 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టం వివరాలను పరిహార సాఫ్ట్వేర్లో నమోదు చేయడానికి అందించారు, పరిహార చెల్లింపు ప్రక్రియ పురోగతిలో ఉంది" అని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు.

## గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల

రాజమహేంద్రవరం ప్రతినిధి : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలోని డెల్టా భూముల్లో ఖరీఫ్ పంట సాగుకు ఆదివారం సాగునీటిని విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ నుంచి తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా హెడ్వర్క్స్ వద్ద గేట్లు ఎత్తి సాగునీటిని దిగువకు వదిలారు. మూడు ప్రధాన పంట కాలువలకు నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ కె.గోపీనాథ్, ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసులు, ఇఇ ఆర్.కాశీవిశ్వేశ్వరరావు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఉచితాల మత్తులో చిత్తవుతున్న ప్రజలు – సేవను మరిచిన పాలకులు..!

## స్వతంత్ర భారతం - 80 ఏళ్ల ప్రయాణంలో ఆకలి మిగిలిన చీకటి..!



హైదరాబాద్, జూన్ 2 (నివాస్ న్యూస్):

"స్వతంత్రత దొరికింది కానీ, స్వాభిమానం దొరకలేదు - అన్నం దొరికింది కానీ, ఆత్మగౌరవం కరువయ్యింది...' ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ భారతదేశానికి స్వాతంత్రం లభించి ఎనభై సంవత్సరాలు పూర్తయ్యాయి. కానీ దేశ పేదలు ఇంకా ఆకలితో వేదన చెందుతున్నారు. వారికి తగిన నివాసం లేదు, నాణ్యమైన విద్య లేదు, కనీస ఆరోగ్య సేవలు అందడం లేదు. ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి అని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

"భారత స్వాతంత్రం పొందినప్పటి నుండి 'ఇటు వంచిన వీపు, అటు కూర్చునే పొద' వలె సాగుతున్న పాలన...!"

"ఉచితాల మాయలో ఉరితాడు వేసిన పాలకులు"

విముక్తిని హరిచేసే ఉచితాల మత్తు వల్ల ప్రజలు తమ హక్కులు మరిచిపోతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత బట్టలతో ప్రజల జీవితం నిలబడదు.

చాలా మంది పాలకులు సేవ అనే పదాన్ని మర్చిపోయారు –పదవుల కోసం ప్రజలను మభ్యపెట్టి, తమ రాజకీయ ప్రయోజనాలు సాధించుకుంటున్నారు.

"వేళ్లతో చూపే చూపులు వేరే, చేతులతో దోచే చేతులు వేరే..!

మాటలతో మాయ చేసే నాయకులు – తీరా ప్రాణమే త్రాగేస్తున్న తీరు!" (శ్రీశ్రీ ధ్వని)

వాస్తవ అభివృద్ధి = విద్య ం వైద్యం

పెద్దఎత్తున ఖర్చుతో ఉచిత వస్తువులపై వ్యయించబోయే బదులు, నాణ్యమైన విద్యా వ్యవస్థ, ఆరోగ్యసదుపాయాలపై దృష్టి పెట్టాలని చుంచు కుమార్ సూచించారు.

ఇది మాత్రమే ప్రజల జీవితాలలో మౌలికమైన మార్పు తీసుకురావచ్చని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి పరిశ్రమల అనుసంధానం అవసరం అని హితవు పలికారు.

"చదువులే నిధులు, శ్రద్ధలే ఆయుధాలు,

అవే ఉన్నతికి మార్గాలు" ు (వేమన పద్యం)

ఇంజనీరింగ్ చదువు = నిరుద్యోగ రహిత భవిష్యత్..?

నేటి ఇంజనీరింగ్ విద్యార్థులు outdated curriculum% ÔÃ, practical exposure లేకుండా చదివి, నిరుద్యోగులుగా మారుతున్నారు.

విదేశాలకు వలసలు పెరుగుతుండడం భారత మేధస్సుకు గాయంగా నిలుస్తోంది. ఈ దిశగా విద్యా విధానంలో సంస్కరణలు అవసరం.

"పుస్తకంలో జ్ఞానం, చేతిలో శూన్యం

అది దేశానికి సంకేతం కాదు, సంక్షోభం!"

తెలంగాణ మార్పుకు మార్గదర్శిగా నిలవాలి

తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే – విద్య, వైద్యం రంగాలపై విశేష శ్రద్ధ పెట్టాలి.

ఉచితాల మత్తు మానేసి, ప్రజల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజా ధర్మ పార్టీ పిలుపునిచ్చింది.

"పుట్టిన భూమిలోనే పట్టుదలతో ఎదగేలా చేసే నాట్యం

అదే నిజమైన పాలనకర్త కర్తవ్యం!"

చుంచు కుమార్ పేర్కొన్న కీలకాంశాలు:

ప్రజలకు ఇవ్వాల్సిన అసలైన సేవ: నాణ్యమైన ఉచిత విద్య, ఆరోగ్యసేవలు

ఉచితాల మత్తు: తాత్కాలిక మత్తు – దీర్ఘకాలిక నాశనం

విద్యార్థులకు నైపుణ్యవృద్ధి కోసం పరిశ్రమల అనుసంధానం అత్యవసరం

ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల్లో మౌలిక వసతుల మెరుగుదల అవసరం

తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా మారాలి

మాటకు ముడి పెడుతూ...

"ఉచితాల మత్తులో జాతి చిత్తవుతున్న వేళ

అభివృద్ధి అంటే అన్నం, ఆరోగ్యం, చదువు అందించడమే అనే నిజాన్ని గుర్తించే సమయం వచ్చింది" చుంచు కుమార్, ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు.

## ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్ స్టాండ్ ఎదురుగా వున్నా వీధి వ్యాపారుల మార్కెట్ నూతన పనులు జోరుగా జరుగుతునా దృశ్యం....







ఖమ్మం జిల్లా జూన్, 01 నివాస్ న్యూస్ ప్రతినిధి:- S,సుధాకర్ ఖమ్మం పాత బస్సు స్టాండ్ ఎదురుగా వున్నా వీధి వ్యాపారుల మార్కెట్ ని గతము లో పట్టాలు కట్టుకొని ఎండ కి వానకి తడుస్తు కూరగాయల విక్రయంచుకుంటూ ఇబ్బంది పడుత్తున్న దృశ్యని,, 44వ డివిజన్ అయినాగుడిపూడి జగదీష్ తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి తీసుకువెళ్లారు వీడి వ్యాపారుల మార్కెట్ లో వున్నా పరిస్థితిని గమనించి మంచి మనుసుతో, మర్కెట్లో కూరగాయలు విక్రయించే వాళ్ళ కుటుంభ0 కడుపులు నింపటానికి వీది వ్యాపారుల డిజిటలైజడ్ మార్కెట్ ని తయారు చేసే పనిలో నిమగ్నమైవున్నారు, అంతేకాక 44వ డివిజషన్ గూడి పూడి జగదీష్ ఎండ వాన అనక మార్కెట్ పనులను దగ్గర వుండి తానే స్వయమ్మ గా చీస్తూ చేస్తున్న క్రమంములో చేతికి గాయమైన సరే వెనకడుగు వేయకుండ పని కట్టుకొని మార్కెట్ పనులను చెక్ చేపిస్తున్న దృశ్యం చూస్తున్న,,ఈ కంగ్రెస్ ప్రభుత్వానికి, తుమ్మల నాగేశ్వర రావు, - గుడి పూడి జగదీష్ కి మా మార్కెట్ తరుపున పాదాభివందనములు.....S,సుధాకర్ 9010 123 541


## మంగళగిరిలో త్వరలోనే రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 2

భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి. మంగళగిరిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లోకేష్ సమీక్ష. భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ.

## నూగూరు గ్రామంలో గుడుంబా పట్టివేత ,ముగ్గురు అరెస్టు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో చర్యలు కఠినం





ములుగు:నూగూరు వెంకటాపురం, జూన్ 2 నివాస్ న్యూస్

వెంకటాపురం మండలంలోని నూగురు గ్రామంలో చట్టవ్యతిరేకమైన గుడుంబా తయారీ, నిల్వ, విక్రయంపై పోలీసులు భారీ దాడులు నిర్వహించారు. ఈ సుదీర్ఘ ఆపరేషన్‌లో గుడుంబా తయారీదారులపై ట్రైని ఎస్సై తిరుపతి రావు నేతృత్వంలో, సుమారు 28 మంది CRPF బెటాలియన్ సభ్యులతో కూమింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలలో అత్యధిక మోతాదులో నిషేధిత గుడుంబా పట్టుబడింది. అధికారుల కథనం ప్రకారం 70 కేజీల పటిక (సబ్బు పటిక ఉపయోగించే గుడుంబా ముడిసరుకు) 70 లీటర్ల సిద్ధమైన గుడుంబా జప్తు చేసినట్టు తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు గుడుంబా తయారీదారులు పోలీసులకు చిక్కగా, మరికొంత మంది సందేహితులు పారిపోయారు.

అరెస్టు చేసిన గుడుంబా నిందితులను స్టేషన్‌కు తరలింపు

అధికారులు పేర్కొన్న మేరకు, పట్టుబడిన ముగ్గురు వ్యక్తులనూ, పట్టుబడిన గుడుంబా ముడిసరకులను, సిద్ధమైన మద్యం మొత్తాన్ని వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పారిపోయిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ప్రాంత ప్రజల ప్రశంస – పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ ఇలాంటి అక్రమ మద్యం తయారీ, వినియోగం గ్రామీణ ప్రాంతాల యువతను నాశనానికి దారి తీస్తుందని ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల సాహసానికి, తక్షణ స్పందనకు వారు ప్రశంసలు గుప్పించారు. "ఇలాంటి దాడులు తరచూ జరిపితేనే గుడుంబా మాఫియా మూలంగా పోతుంది" అని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు. వారు ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరుతున్నది – ఈ ముఠాలపై పిడి యాక్ట్ లాంటి కఠిన చట్టాలు ప్రయోగించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## పరాగ్వే అధ్యక్షుడు ఇండియా పర్యటన



న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధిపరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్ భారత్ రెండురోజుల పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఇదే ఆయన తొలి భారత పర్యటన. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు ఢిల్లీ మంత్రి హర్షవర్ధన్ మల్హోత్రా ఘనంగా స్వాగతి పలికారు. ఆయనకు ఢిల్లీలోని పాలం వైమానిక దళ స్టేషన్‌లో గార్డ్ గౌరవ వందనం చేశారు. కాగా, ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో ఢిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ప్రధానంగా పరాగ్వే, భారత్‌ల ఇరుదేశాల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సంబంధాలను మరింత పెంచుకునేలా విస్తృత లక్ష్యం దిశగా ఇరు నేతలు చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. ఈ పర్యటనలో పరాగ్వే అధ్యక్షుడుతోపాటు మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం కూడా భారత్‌కి చేరుకుంది. సెప్టెంబర్ 13,1961నుంచిపరాగ్వే, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలున్నాయి. అప్పటి నుంచి ఇరు దేశాలు వాణిజ్యం, వ్యవసాయం, ఔషధాలు, సమాచార సాంకేతిక రంగాలలో సహకారం ఉంది. లాటిన్ అమెరికాలో భారత్‌కి పరాగ్వే కీలక భాగస్వామి ఉంది.

## ఆంధ్రా నరకాసుర జగన్ పిడా విరగడై సంవత్సరం..

### జూన్ 4 న ఊరురూ సంబరాలు జనసేన నాయకులు





నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల గడచిన ఐదేళ్లు రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి, భౌతిక దాడులు చేసి.. ప్రజల్ని నయవంచన గురిచేసిన వైసిపి అనే దుష్టశక్తిని.. కూకటి వేళ్ళతో సహా పెకిలించేలా ప్రజలు గొప్ప తీర్పు ఇచ్చిన రోజు జూన్ నాలుగవ తేదీ అని కటికం అంకారావు అన్నారు... సరిగ్గా ప్రజా పాలన ఏర్పడి సంవత్సరం కావస్తున్న తరుణంలో.. పీడా విరగడయింది పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకోవాలని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నిర్ణయించింది... గురజాల నియోజకవర్గ వ్యాప్తంగా జూన్ 4న సంబరాలు చేసుకోవాలని సమన్వయకర్త కటికం అంకారావు.. పిలుపునిచ్చారు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో.. అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని.. అలాగే కూటమి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రానున్న నాలుగేళ్లలో అనేక అభివృద్ధి పనులు జరగనున్నాయని అన్నారు.. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.. నియోజకవర్గ అధికార ప్రతినిధి అడపా వెంకట్ మాట్లాడుతూ.. సైకో పాలనతో రాష్ట్ర ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని... అందిన కాడికి దోచుకొని తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొని.. రాష్ట్రన్ని అప్పులమయం గా జగన్ చేసారని అన్నారు... జగన్ కుటుంబ సభ్యులతోబాటు రాష్ట్ర ప్రజలని కూడా వెన్నుపోటు పొడిచారాని వెంకట్ అన్నారు... జిల్లా కార్యదర్శి అంబటి మల్లి మాట్లాడుతూ... జగన్ పీడ వదిలి..ప్రజా పాలనా ఏర్పడి ఏడాది అవుతుందని.. ప్రజలందరు సంతోషంగా ఉన్నారని అన్నారు... కూటమి శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.. నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.. ఊసరవెల్లి లా కండువాలు మార్చే కొంతమంది.. జనసేన అధినేత పై అవాకులు చావాకులు వాగుతున్నరని.. నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడాలని వారికీ హితవు పలికారు.. పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ..ప్రజలు సంతోషంగా ఉన్నావేళా జగన్ అండ్ కో వెన్నుపోటు దినం పేరు తో మళ్ళీ అరాచకాలు సృష్టించడానికే పథకం రచిస్తుందని అన్నారు.... చెల్లిని ఆస్తి పోటూ, తల్లిని వెన్నుపోటు, బాబాయిని గొడ్డలిపోటుతో.. జాలి దయ కనికరం లేకుండా పోటు మీద పోటు వెన్నుపోటు పొడిచిన అరాచక శక్తి జగన్మోహన్ రెడ్డి అని రమేష్ అన్నారు... ఎండాకాలం ఒక పార్టీ..వర్షాకాలంలో మరో పార్టీ.. ఇలా పూటకో పార్టీ మార్చే వ్యక్తులు పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తున్నారని.. వారికి పవన్ కళ్యాణ్ పేరు పలికే అర్హత లేదన్నారు... హాస్పిటల్ పేరుతో అమాయక ప్రజలను దోచుకుని... డబ్బుంది కదా అని నోరుజారితే....మీ చీకటి కొననాన్ని బయటపెడతామని అన్నారు...ఇంకోసారి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని రమేష్ అన్నారు.. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, బేతంచెర్ల ప్రసాద్, ప్రోగ్రాం కమిటీ మెంబర్ సలీం, మండల కార్యవర్గ సభ్యులు గుర్రం కోటి, మల్లెల రామాంజి, అంబటి సాయి, గుంటూరు శీను, పవన్, వీర మహిళ సింగంశెట్టి రమణ, తోట రామదాసు ఇతర నాయకులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి కారు వీరంగం





విజయనగరం నివాస్ న్యూస్ ప్రతినిధి విజయనగరం సన్ స్కూల్ ప్రక్కన గల రామక్రిష్ణ నగర్ లో ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కారు బీభత్సం సృష్టించింది. రామకృష్ణ నగర్ లో పేదలు ఇళ్లలో నిద్ర పోతున్న వేల పట్నాన సత్యవతి ఇంటి పైకి కారు డంపింగ్ యార్డు మీదుగా 15 అడుగుల ఎత్తు నుండి దూసుకొని వచ్చి0ది. కారు కింద ఇద్దరు పిల్లలు, గొడ్డు వినయ్ (14), పట్నాన మహీంద్రా (12) మరియు పట్నాన సత్యవతి (60) కూరుకుపోయారు. పిల్లలకి తీవ్రంగా దెబ్బలు తగిలి సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ సమయంలో కాలనీ యువకులు అంధుబాటులో ఉన్నారు. వారు కారును ఎత్తి కారు కింద ఉన్న పిల్లల్ని రక్షించారు. లేకపోతే పిల్లలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడేదని స్థానికులు తెలిపారు. మహీంద్రాకి కాలు పైన రెండు చోట్ల కుట్లు వేశారు. ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు తెలిపారు. తలపై తీవ్ర గాయమై0ది. వినయ్ కి చెయ్యి విరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తెల్లం వెంకటరావు





నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రాచలం చర్ల రోడ్డు నందు కేకే ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి నివేదిక మరియు నాణ్యతమైన విత్తనం రైతన్నకు నేస్తం పథకాలను విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వేతనాల్లేని పారిశుధ్య కార్మికులు

రాజమహేంద్రవరం.నివాస్ న్యూస్ ప్రతినిధి :జిల్లాలోని పంచాయతీల పరిధిలో చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్స్ (పారిశుధ్య కార్మికులు) పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలోని అత్యధిక పంచాయతీలలో మూడు నెలలకుపైగా గౌరవ వేతనాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కార్మికులు సతమతం అవుతున్నారు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడుతున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలులో భాగంగా ఐదేళ్ల కిందట పంచాయతీల పరిధిలో 250 కుటుంబాలకు ఒకరు చొప్పున గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. ప్రారంభంలో జిల్లాకు సంబంధించి సుమారు 900 మందికి పైగా నియామకం చేశారు. సకాలంలో వేతనాలు అందక పోవడంతో వీరి సంఖ్య తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం సుమారు 760 మంది మాత్రమే పని చేస్తున్నట్లు అంచనా. నెలకు రూ.6 వేల చొప్పున గౌరవ వేతనంగా తొలుత వీరికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి వేతనాలు చెల్లించే వారు. కొన్నాళ్ల పాటు మంజూరైన తర్వాత కార్పొరేషన్ నుంచి చెల్లింపులు నిలిచాయి. ఆ తర్వాత పంచాయతీల పరిధిలోని 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జనరల్ నిధుల నుంచి వారికి వేతనాలు చెల్లించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో 365 పంచాయతీలకు గాను 280 పంచాయతీల వార్షిక ఆదాయం తక్కువగా ఉండడంతో వారిపై దృష్టి సారించడం లేదు. సాధారణ, ఆర్థిక వనరులు మెరుగ్గా ఉన్న పంచాయతీల్లో నిధులను బట్టి మాత్రమే గ్రీన్ అంబాసిడర్లకు చెల్లింపులు చేస్తున్నారు. చెత్త సేకరణే ధ్యేయంగా బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీ నిధుల మళ్లింపుతో వారికి కష్టాలు తప్పడం లేదు. పంచాయతీల పరిధిలో ఆదాయ వనరులు అంతంత మాత్రంగానే ఉండడంతో సకాలంలో జీతాలు అందడం లేదు. నిత్యం పారిశుధ్య పనుల్లో నిమగమయ్యే తమకు సకాలంలో వేతనాలు చెల్లించకపోతే



ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇచ్చే అరకొర జీతం సక్రమంగా చెల్లించుకుంటే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు లేకుండా జీవనం సాగించడం ఎలానో అధికారులే చెప్పాలని వాపోతున్నారు. తడి, పొడి చెత్త సేకరణకు ఉపయోగించే రిక్షాల మరమ్మతులను సైతం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచి సేకరణ పనిలో ఉండడంతో వేరే పనులకు వెళ్లలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్లే అవకాశం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం అప్పులు చేసి కుటుంబ పోషణ చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా : జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఇలక్కియ బాధ్యతల స్వీకరణ

ఎన్టీఆర్ :నివాస్ న్యూస్ ప్రతినిధి కీలకమైన ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా ఆనందంగా ఉందని.. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. ఎస్.ఇలక్కియ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసినట్లు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తర్లుపాడు నివాస్ న్యూస్ ప్రతినిధి :ఆటపాటల్లోనే కాదు, మరణించిన మిత్రుల కుటుంబాల ఆర్థిక కష్టాలలో తాము అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు నిరూపించారు. మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా 25 సంవత్సరాల తర్వాత ఒకే చోట కుటుంబాలతో సహా చేరి సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని నెమరు వేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. అప్పట్లో వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు జె కృష్ణమూర్తి, కె గోపాల కృష్ణమూర్తి, కె సుబ్రహ్మణ్యం, డి వెంకటేశ్వర రెడ్డి, గోవిందయ్య, కె. యానివిలాషిణి, షేక్ యూసఫ్, పెరుమాళ్ల కోటి మోహన్, అప్పల సుబ్రహ్మణ్యం, వాడేలా వెంకటరమణలకు మెమెంటోలు, వెండి నాణేలు, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమతోపాటు పదో తరగతి వరకు కలిసి చదివి, అకాల మరణం చెందిన వారి బాల్యమిత్రులు మాలపాటి వెంకటేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి శ్రీనివాసరెడ్డి, తాడి భూపాల్ రెడ్డి, రవికుమార్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున మొత్తం 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, ఉపాధ్యాయులు గోరు శ్రీనివాసులు, ఆనంద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రజల వద్దకే వైద్య సేవలు

సంతనూతలపాడు :నివాస్ న్యూస్ ప్రతినిధి ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలను అందిస్తున్నట్లు ఒంగోలు వెంకటరమణ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ కే చంద్రశేఖర్ అన్నారు. సంతనూతల పాడులోని చెన్నకేశవ స్వామి గుడి ఆవరణలో వెంకటరమణ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 150 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ కే చంద్రశేఖర్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం హరిబాబు, బాపట్ల పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒంగోలు, వెంకటరమణ హాస్పిటల్ వారు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగులకు ఉచితంగా వైద్య సేవ సహకారాలను అందిస్తూ,



రోగులకు ఇంటి వద్దకే వైద్యాన్ని అందించాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెలకు నాలుగు క్యాంపులను ఏర్పాటు చేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందజేస్తూ వారిలో ధైర్యాన్ని నింపుతున్నామని అన్నారు

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ ఫొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!

దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ఫ్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది.



ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మద్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!

సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్తావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్



పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.

## నివాస్ సినిమా న్యూస్



ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక